క్లుప్తంగా

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



అగ్నిప్రమాదాల నివారణ సామగ్రిని పరిశీలిస్తున్న తహసీల్దార్ కృష్ణజ్యోతి

రంపచోడవరం: మండల కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలను ఆదివారం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ ఎ.కృష్ణ జ్యోతి మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణ లో అగ్నిమాపక సిబ్బంది సేవలు ఎంతో విలువై నవన్నారు. అగ్నిప్రమాదాలపై చైతన్య కలిగించేం దుకు రూపొందించిన కరపత్రాలు, ఫ్లెక్సీలను ఆయన ఆవిష్కరించారు.అగ్నిప్రమాదాలు, వాటి నివారణపై వారం రోజుల పాటు రంపచోడవరం లో ప్రయోగాత్మకంగా అవగాహ న కల్పిస్తామని అగ్నిమాపక అధికారులు తెలిపారు. విధుల్లో ప్రాణాలు అర్పించిన అగ్నిమాపక సిబ్బందికి నివాళులర్పించారు. గంగన్నదొర, రామచం ద్రరావు, వెంకన్న, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ముమ్మరంగా తనిఖీలు

గూడెంకొత్తవీధి: మావోయిస్టులు పిలుపునిచ్చి న బంద్‌తోపాటు ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. మండల కేంద్రం మీదుగా రాకపోకలు సాగించే వాహనా లు పోలీసులు ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. అనుమానితులను వివరాలను సేకరిస్తున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఎటువంటి విధ్వంసకర సంఘటనలకు ఆస్కారం లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్టు సీఐ అప్పలనాయుడు, ఎస్ఐ అప్పలసూరి తెలిపారు.

200 మందికి వైద్య పరీక్షలు



శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

రంపచోడవరం: రామకృష్ణ మిషన్ గిరిజన సం చార వైద్యశాల రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో ఆదివారం రంపచోడవరంలోని గిరిజన సంచార వైద్యశాలలో వైద్య శిబిరం నిర్వహించినట్టు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనం దజీ మహారాజ్ తెలిపారు. రామకృష్ణ మఠం ఆఫీస్ ఇన్‌చార్జి స్వామివేద విద్యానంద మహా రాజ్ పాల్గొని వైద్య సేవలు పరిశీలించారు. డాక్టర్లు దాసరి ఉమా మహేష్, తలారి వెంకట సుబ్బారావు, సంపత్‌కుమార్ సుమారు 200 మందికి వైద్య సేవలు అందించి, అవసరమైన వారికి రక్తపరీక్ష లు చేసినట్టు తెలిపారు. 40మం దికి కంటి పరీక్షలు చేసి ఎనిమిది మందికి కళ్ల ద్దాలు అందించారు. కంటి ఆపరేషన్ నిమిత్తం 17మందిని పరమహంస యోగానంద ఆస్పత్రికి తరలించారు. రోగులు, సహాయలకు భోజన సదుపాయం కల్పించారు. శ్రీనివాస్, చంటి బాబు, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తాటాకిల్లు దగ్ధం



అగ్నిప్రమాదంలో కాలిపోయిన తాటాకిల్లు

రాజవొమ్మంగి: మండలంలోని ఏ.వణకరాయి గ్రామానికి చెందిన కౌలురైతు సుంకర రామచం ద్రరావు తాటాకిల్లు ఆదివారం అగ్నిప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది. దీనితో బాధిత కుటుం బసభ్యులు కట్టుబట్టలతో వీధిన పడ్డారు. ప్రమా దాన్ని గుర్తించిన తల్లి వీరమణి తన పది రోజుల పాపను ఉయలలో నుంచి తీసి బయటకు పరు గులు తీయడంతో పెను ప్రమాదం నుంచి తప్పిం చుకున్నట్టు గ్రామస్తులు చెప్పారు. గ్యాస్ పొయ్యి నుంచి ఎగసిన మంటలే ఈ ప్రమాదానికి కారణం అయి ఉండవచ్చని పలువురు చెబుతు న్నారు. అగ్నిప్రమాదంలో సుమారు రూ.2లక్షల ఆస్తి నష్టం జరిగినట్టు బాధితులు తెలిపారు. మంటలు వ్యాప్తి చెందకుండా స్థానికులు అదుపు లోకి తెచ్చారు. బాధిత కుటుంబాన్ని ఆదు కోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

రాజవొమ్మంగి: జడ్డంగి పోలీస్‌స్టేషన్ పరిధిలో వేర్వేరు పేకాట స్థావరాలపై దాడి చేసిన పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు. ఎస్ఐ రఘునాథరావు తెలిపిన వివరాల ప్రకారం ఎ.వ ణకరాయిలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. వారి నుంచి రూ. 10,200 నగదు స్వాధీనం చేసుకొన్నారు. జడ్డంగి శివా రులో పేకాట ఆడుతున్న మరో నలుగురు వ్యక్తు లను కూడా పోలీసులు అరెస్టు చేశారు. వారి నుం చి రూ. 5,030 నగదు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. పట్టుబడిన వారిని సోమవారం కోర్టుకు అప్పగిస్తామన్నారు.



అరకులోయలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



అరకులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సర్పంచ్ వెంకటరావు తదితరులు



ముంచంగిపుట్టులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సీఐ రమేష్ తదితరులు



హుకుంపేటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలదండ వేస్తున్న ఎంపీపీ రాజాబాబు, నేతలు



పెదబయలులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్



జి.మాడుగులలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



చింతపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



కొయ్యూరులో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ తదితరులు



రేఖపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



రంపచోడవరంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

- ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు
- వాడవాడలా సేవా కార్యక్రమాలు

అరకులోయ రూరల్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆ ర్.అంబేడ్కర్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వ హించారు. వాడవాడలా అంబేడ్కర్ విగ్రహానికి, చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు.పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బలహీన వర్గాల ఆశాకిరణం అంబేడ్కర్ అని కొనియాడారు. ప్రపంచంలో ఉన్నత, ఉత్తమ రాజ్యాంగం అందించిన ఘనత అంబేడ్కర్‌కే దక్కిందన్నారు. నిరుపేద కుటుం బంలో జన్మించి, స్వయం కృషితో అత్యున్నత స్థాయికి ఎదిగిన మహనీయుడిగా అభివర్ణించారు.ప్రతీ ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలన్నారు.పేద, బడుగు,బలహీన వర్గాల వారికి రాజకీయాల్లోను, ప్రభుత్వ ఉద్యోగాల్లోను రిజర్వే షన్‌లు చేసిన మహనీయులు అంబేడ్కర్ అని కొనియాడారు.

మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వైఎ స్సార్‌సీపీ అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలిం గం మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ అని కొనియాడారు. అందరికి సమనత్వం కోసం ఆయన ఆహర్నిశలు శ్రమించార న్నారు, ఆయన అడుగుజాడలో నడిచి, ఆయన ఆశ యసాధనకు కృషి చేద్దామన్నారు.అరకులోయ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పం పిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్‌కు మార్, ఎంపీపీ ఉషారాణి, మండల కన్వీనర్ సంపత్ కుమార్,ఎంపిటీసీ సభ్యులు ఆనంద్‌కుమార్,సత్రుగు న్,రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ (అరకులోయటౌన్): మండలంలో జరిగిన కార్యక్రమాల్లో సర్పంచ్‌లు వెంకటరావు, సుబ్బారావు, మండల పార్టీ కార్యదర్శి వినోద్ కుమార్ , మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కె.హరి, వైస్ ఎంపీపీ శెట్టి ఆనంద్ తదితరులు పాల్గొ న్నారు.

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో జరిగిన కార్యక్ర మంలో చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంగడ రమేష్, పెద గూడ సర్పంచ్ బాబురావు, జేసీఎస్ జిల్లా కో-ఆర్డి నేటర్ జగబంధు, జి.మాడుగుల సీఐ రమేష్ ,ఎం పీపీ సీతమ్మ, ఎస్ఐ రవీంద్ర, అంబేడ్కర్ సేవ సం ఘం అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, ఉద్యో గులు తదితరులు పాల్గొన్నారు.



వాల్మీకినగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న స్థానికులు, పోలీసులు

హుకుంపేట: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు విశ్వే శ్వరరావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు చిన్నబ్బ తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: మండలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు వ్యాచరచన పోటీలు నిర్వహించి విజేత లకు బహుమతులు ఇచ్చారు. విద్యార్థులు పలు సాం స్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భీమసందరం , అప్పారావు, నాగేశ్వరరావు, సాంబశివరావు తదిత రులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలలో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీటీసీ సభ్యులు గబ్బాడి సన్యాసిదొర, పాంగి లక్ష్మి , సర్పంచ్‌లు కిముడు రాంబాబు, ఐసరం హనుమం తరావు, సూరిబాబు, ఉప సర్పంచ్ వరలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు నుర్మని మత్స్యకొండంనాయుడు, ఎఫ్ఏ మత్స్యకొండబాబు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: మండలలో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ అనూషాదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విజయభారతి ,వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస పాత్రుడు, సర్పంచ్‌లు దురియా పుష్పలత, గెమ్మిల లలిత, రమేష్‌నా యుడు, మహేశ్వరి, శాంతికుమారి, వైస్ ఎంపీపీలు శారద, ,వెంగళరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ మీరా, మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి,కో-ఆప్షన్ సభ్యులు నాజర్‌వలీ, ఎంపీటీసీలు మీనాకుమారి, ధారలక్ష్మి, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. చేయూత వారియర్స్ ట్రస్ట్ అధ్యక్షుడు డి.రమణ ఆధ్వ ర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

కొయ్యూరు: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమం లో ఎంపీపీ బడుగు రమేస్, జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు , వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ, పార్టీ జిల్లా అధ్యక్షులు జల్లి బాబులు, సచివాలయం కన్వి నర్ బండి సుధాకర్, జిల్లా కార్యదర్శి గాడి సత్యనారా యణ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి, మం డల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగటి మిసిలినా యుడు, నియోజకవర్గ బూత్ కన్వీనర్ పాట్టిక పోతు రాజు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి సూరిబాబు, ట్రైకార్ డైరెక్టర్ సరస్వతి, ఎంపీటీసీ అప్పారావు, వివిధ పార్టీ ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గంగవరంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, గ్రామస్తులు



చింతూరులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న వివిధ సంఘాల నాయకులు

సీలేరు: సీలేరులో జరిగిన కార్యక్రమాల్లో జెన్‌కో సూపరింటెండింగ్ ఇంజనీరు ప్రశాంత్ కుమార్, ఎం పిటీసి సాంబమూర్తి, ఎస్ఈ ప్రశాంత్‌కుమార్, ఈఈలు ప్రభాకర్, లక్ష్మీనారాయణ, సర్పంచ్ దుర్గో, ఎంపిటిసి సాంబమూర్తి, నాయకులు లక్ష్మణ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: మండలంలో జరిగిన కార్యక్రమాల్లో ఏవో డీఎస్‌వీ రమణ, , డీఈ చైతన్య, రాజారెడ్డి, సర్పంచ్ మంగా బొజ్జయ్య, మండల పార్టీ కన్వీనర్ జల్లేపల్లి రామన్నదొర, నాగేశ్వరరావు, రమణయ్య, సింహాద్రి, విల్లన్‌బాబు, సూరిబాబు, జిల్లా ఎస్సీ,ఎస్టీ మోనటిరింగ్ కమిటీ మెంబర్ బాలు, వరప్రసాద్ రావు, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



ఎటపాకలో వృద్ధాశ్రమంలో పండ్లు , రొట్టెలు పంపిణీ చేస్తున్న అంబేడ్కర్ యూత్ కమిటీ సభ్యులు

వీఆర్ పురం: మండలంలో జరిగిన కార్యక్రమాల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేత లకు బహుమతులు అందజేశారు. అంబేడ్కర్ కాలనీ యూత్, జై భీమ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్య దర్శి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాచర్ల గంగులు, మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, జెడ్పీటీసీ సభ్యుడు వాళ్ల రంగారెడ్డి, మన్యం కవి నూనె రమేష్, ,ఎంపీటీసీ బంధం విజయలక్ష్మీ, చీమల కాం తారావు, మోడెం నరేష్, కాపారపు ఉమా, సంజీవరా వుతదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలో జరిగిన కార్యక్రమాల్లో హెచ్‌సీ.వెంకటసుబ్బారావు, బుజ్జి, కిరణ్, శివ, కొండ బాబు తదతరులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలో జరిగిన కార్యక్రమాల్లో సర్పంచ్ కలుముల అక్కమ్మ, డాక్టర్ తీగల ప్రభ, బుల్లియమ్మ, పావని, వెంకటేశ్వర్లు దొర, సిద్దు, బొ జ్జయ్య, రాజేంద్రప్రసాద్, చిన్న బాబు, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలో జరిగిన కార్యక్రమాల్లో జెడ్పీ టీసీ ఉబ్బా సుస్మిత, భూపతిరావు, నాగేశ్వరరావు, డాక్టర్ ఉదయ్, వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు గొంగడి వెంకట్రామిరెడ్డి, వర్సా బాలకృష్ణ, హోలీస్పిరిట్ స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు జి.జాన్సన్, నర్సిం హారావు, నరేష్, శివబాబు, మాధవరావు, నాగేశ్వర రావు, రవి, శశికుమార్, వంశీ, సత్యనారాయణ తదిత రులు పాల్గొన్నారు. గ్రేస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

చింతూరు: మండలంలో జరిగిన కార్యక్రమాల్లో శ్రీని వాసరావు, కిష్టయ్య, రవి, అరవింద్, రమేష్, కృపా కుమార్, శ్రీను, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండల కేంద్రంలో జరిగిన కార్యక్ర మాల్లో శ్రీకాంత్, వెంకటరమణారెడ్డి, త్రిమూర్తు లు, జార్జి కుటుంబరావు, సీహెచ్‌సీ వైద్యాధికారి చైతన్య, రాజబాబు, లక్ష్మణరెడ్డి, సత్యనారాయణ, భగవా న్‌మూర్తి, శివరామ్ తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లిలో రక్తదానం చేస్తున్న దృశ్యం

కూనవరం: మండలంలో జరిగిన కార్యక్రమాల్లో ఎం పీపీ పాయం రంగమ్మ, రాష్ట్ర మేరుకులం డైరెక్టర్ దీకొండ గంగాధర్‌రావు, మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, మండల కన్వీనర్ ఆలూరి కోటే శ్వరరావు, సర్పంచ్‌లు కారం పార్వతి, సున్నం అభి రామ్, కట్టం లక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు సోముల కొండ లరావు, ఎలిపె రమేష్, భరతమూర్తి, మోహన్‌రావు, పాపారావు, దివాకర్, పూర్ణ, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మారేడుమిల్లిలో ఏఎంసీ డైరెక్టర్ దూడ స్మిత్, మాజీ ఎంపీటీసీ గొర్లె అనిల్, సతీష్, పెన్సిన్, షెడ్రాక్, శ్రీను దొర, మంగి రెడ్డి, రామి రెడ్డి, నవీన్, త్రిత్వకుమార్, దేవేంద్రం, రామిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రత్నశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మోతుగూడెం: మోతుగూడెంలో జరిగిన కార్య క్రమాల్లో సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్ బొడ్డు శ్రీధర్, ప్లాంట్ మేనేజర్ భీమవరపు బాలకృష్ణ, అసి స్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ సూర్య మోహన్ రావు, ఎస్ఐ జి.గోపాలరావు, ఏఈ నరసింహం, హెచ్ఎం రఘురాం, ఉపేంద్ర, ధారబాబు, శ్రీనివాస్, రామా రావు శైలజ, చిన్నమ్ములు తదితరులు పాల్గొన్నారు.వి ద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఏపీఎస్ ఈబీ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు, పండ్లు, విద్యా ర్థులకు పెన్నులు, పుస్తకాలు అందజేశారు.



వై.రామవరంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు



సీలేరులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జెన్‌కో ఇంజనీర్లు, గ్రామస్తులు



మోతుగూడెంలో దుస్తులు పంపిణీ చేస్తున్న జెన్‌కో సీఈ శ్రీధర్



మారేడుమిల్లిలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



టేకులబోరులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, గ్రామస్తులు

సీఎం జగన్‌పై దాడి హేయమైన చర్య



చిలకలగెడ్డలోని ర్యాలీని చేపట్టిన ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ తదితరులు



డుంబ్రిగుడలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న నాయకులు



ముంచంగిపుట్టులో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు పద్మారావు, నాయకులు



జి.మాడుగుల జెడ్పీటీసీ డాక్టర్ వెంకటలక్ష్మి

అనంతగిరి/డుంబ్రిగుడ (అరులో యటౌన్)/ముంచంగిపు ట్టు/జి.మాడుగుల/వీఆర్ పురం/ రాజవొమ్మంగి/చింతూరు/హుకుం పేట/కూనవరం: విజయవాడలో మేమంతా సిద్ధం బస్సు యాత్రలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాళ్ల దాడిపై జిల్లా వ్యాప్తంగా నిరసనలు మిన్నం టాయి. వాడవాడలా వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీలు నిర్వ హించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై చంద్రబాబు, కూటమి పార్టీ నేతలు ఓటమి భయంతోనే దాడికి పాల్పడారన్నారు. జనక్షేత్రంలో అడుగడుగునా వైఎ స్సార్‌సీపీకు లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఓటమి భయంతో చంద్రబాబు, కూటమి పార్టీ నేతలు సీఎం జగన్‌ను లక్ష్యంగా చేసుకొని ఈ హత్యాయత్నా నికి పాల్పడ్డారన్నారు. చంద్రబాబుకు ఇలాంటి దాడులు చేయించడం అలవాటేనన్నారు. ఈ దాడి వెనుక కచ్చితంగా టీడీపీ ప్రేరేపిత శక్తులు ఉన్నాయ న్నారు. ఎన్నికల సమయంలో కవ్వింపులకు పాల్పడి విధ్వంసాన్ని సృష్టించేందుకు చంద్రబాబు పన్నిన పన్నాగమన్నారు. ఈ ఘటనపై ఎన్నికల కమీషన్ సమ గ్రమైన విచారణ నిర్వ హించి ముఖ్యమంత్రిపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. అనంతగిరిలో ఎంపీటీసీ తడబారికి మితుల, సర్పంచ్ అప్పారావు, కనీ ్వనర్లు పైడితల్లమ్మ, కుమార్ తదితరులు పాల్గొన్నారు. డుంబ్రిగు డలో సర్పంచ్‌లు వెంకట రావు, కె.హరి, సుబ్బా రావు. వైస్ ఎంపీపీ శెట్టి ఆనంద్, ముంచంగిపుట్టులో మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు, జేసీఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ జగబంధు, సర్పంచులు రమేష్, బాబూరావు, జి.మాడుగులలో వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి ఎంపీటీసీలు గబ్బాడి సన్యాసిదొర, పాంగి లక్ష్మి, సర్పంచ్‌లు రాంబాబు, హనుమంతరావు, మం డల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండనాయుడు, వీఆర్ పురంలో మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగులు, వ్యవసాయ సలహా మండలి సభ్యుడు శ్రీనివాస్, ఎంపీటీసీ విజయలక్ష్మి, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, సచివాలయ కన్వీనర్లు కాంతారావు, జయ రాజ్, బాలాజీ, రాజవొమ్మంగిలో మండల పార్టీ అధ్య క్షుడు రామకృష్ణ , ఎంపీపీ వెంకటలక్ష్మి, సర్పంచ్‌లు శుభలక్ష్మి, మురళీకృష్ణ, ఘనలక్ష్మి, నాగేశ్వరరావు, ఎం పీటీసీలు గంగదుర్గ, లోవకుమారి, చింతూరులో జెడ్పీటీసీ మురళి, ఎంపీపీ సవలం అమల, వైస్ ఎం పీపీలు సుధాకర్, అర్జున్, కో-ఆప్షన్ మెంబర్ ఎండీ అక్బర్‌అలీ, మండల కన్వీనర్ రామలింగారెడ్డి, కృష్ణ, హుకుంపేటలో ఎంపీపీ రాజుబాబు , మండల పార్టీ అధ్యక్షుడు కొండబాబు, జిల్లా సలహా మండలి సభ్యుడు విశ్వేశ్వరరావు, రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండలరావు, కూనవరంలో ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ విజయ, మండల జేసీ ఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, కోటేశ్వరరావు, పాపారావు, మేరుకులం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గం గాధర్, గుజ్జాబాబు, సొసైటీ అధ్యక్షుడు కొండ లరావు, సర్పంచ్‌లు పార్వతి, సున్నం అభిరామ్, కట్టం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



జి.మాడుగులలో మాట్లాడుతున్న ఎంపీటీసీ, సర్పంచ్‌లు, నాయకులు



రేఖపల్లిలో మాట్లాడుతున్న పార్టీ మండల కన్వీనర్ సత్తిబాబు, నేతలు



రాజవొమ్మంగిలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు



కూరవరంలో మాట్లాడుతున్న నాయకులు



హుకుంపేటలో మాట్లాడుతున్న ఎంపీపీ రాజుబాబు, నాయకులు

జగనన్నతోనే గడప గడపకు సంక్షేమ ఫలాలు



తుడుమురాయిలో పర్యటిస్తున్న నాయకులు



వెదురుపల్లిలో స్థానికులతో ఎంపీపీ కుమారి, సర్పంచ్ సుభద్ర, అరుణ్ తదితరులు

ముంచంగిపుట్టు/గూడెం కొత్తవీధి: ముంచంగిపుట్టు మండలంలోని బూసిపుట్టు పంచాయతీలో తుడు మురాయి, పిట్టగుడ్లు, సంతవీధి, తోటమెట్ట, సరియాపల్లి గ్రామాల్లో కుమడ ఎంపీటీసీ సభ్యు రాలు మట్టం రాములమ్మ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికల ప్రచారం జరిగింది. ఆమె మాట్లాడుతూ సీఎం జగనన్నతోనే గడప గడపకు సంక్షేమ ఫలాలు అందాయన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను గెలిపిం చాలని కోరారు. గూడెం కొత్తవీధ మండలంలోని వెదురుపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ బోయిన కుమారి పేదల జీవి తాల్లో వెలుగులు నింపిన జగనన్నను మళ్లీ ముఖ్య మంత్రిగా గెలిపించుకుందామన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్‌కు గుర్తుకు ఓటు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును గెలిపించాలని కోరారు. సర్పంచ్ సుభద్ర, పీఏసీఎస్ అధ్యక్షుడు అరుణ్, జిల్లా కార్యదర్శి గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సత్సంగ్

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో సత్సంగ్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. సంస్థ ప్రతినిధి పద్మజ మాట్లాడుతూ మంచి గురువు, స్నేహితుడు, గ్రంథా లతో గడపటమే సత్సంగ్ అని చెప్పారు. సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలన్నారు. పలువురు భక్తి గీతాలు ఆలపించారు. వెంకటరావు, శ్రీనివాస్, వెలుగు ఏపీఎం దేవమంగ, మధుసూదన్, రాజు పడాల్, రాజేష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



సత్సంగంలో ప్రవచిస్తున్న పద్మజ

మారెమ్మ ఉత్సవాలు ప్రారంభం

సీలేరు: సీలేరులో మారెమ్మ తల్లి ఉత్సవాలు ఆది వారం నుంచి ప్రారంభమయ్యాయి. సీలేరు గ్రామానికి చెందిన దండుపాటి శ్రీను ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయంలోని అమ్మవా రికి పంచామృతాభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. తమిళనామ సంవత్సర ప్రకారం జరిపే ఈ ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 16 నుంచి మే 1న మరుపూజతో ఉత్సవాలు ముగియనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకున్నట్టు పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జరిగిన జెండా ఆవిష్కరణకు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొ న్నారు.



అమ్మవారి ఉత్సవ పతాకవిష్కరణలో పాల్గొన్న భక్తులు